# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- ప్రజలు వదంతులను నమ్మవద్దు
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,



**భూపాలపల్లి జిల్లా షాపు రిపోర్టర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రజలు వదంతులను నమ్మవద్దని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

గురువారం | 26 | మార్చి | 2026 ◆ పేజీలు : 10




# జీసీసీ నిర్వహణలో లోపాలు?

**ఏటూర్ నాగారం, మార్చి 25 ప్రజా జ్యోతి** గిరిజనకోపరేటివ్‌కార్పొరేషన్ (జీసీసీ) ఆధ్వర్యంలో నడుస్తున్న పలు సేవల నిర్వహణపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెట్రోల్ బంక్ నిర్వహణ సరిగా లేక అస్తవ్యస్తంగా మారిందని, నష్టాల ఊబిలో కూరుకుపోతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప కొత్త పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం లేదని అధికారులు నిరాకరించగా, ప్రస్తుతం ఉన్న బంక్‌లోనూ సరైన నిర్వహణ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో లక్షలలో అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి కొంత మంది కిందిస్థాయి ఉద్యోగులను బాధ్యులను చేస్తూ అమాయకులను సస్పెండ్ చేసిన సంఘటన నెలకొన్నాయి. అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారుల పై మాత్రం చర్యలు శూన్యం. అంటూ బహిర్గతంగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఉత్పత్తుల సరఫరా, అవగాహన సదస్సుల నిర్వహణ పూర్తిగా నిలిచిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా, జీసీసీకి సంబంధించిన

## పెట్రోల్ బంక్ నుండి రేషన్ వరకు సమస్యల పరంపర

సొసైటీ మీటింగులు మూడు నెలలకు ఒకసారి కూడా నిర్వహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత కొంతకాలంగా నేరుగా గోదాం నుండి పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. గోదాంల నుండి రేషన్ షాపులకు పంపే బియ్యం సంచుల్లో 40–42 కేజీలు మాత్రమే ఉండి, సుమారు 8 కేజీలు తక్కువగా వస్తున్నాయని డీలర్లు ఆరోపిస్తున్నారు. దీంతో రేషన్ డీలర్లు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇక్కడ నుండి మహారాష్ట్రకు పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనడానికి రేషన్ షాపులలో 50 కేజీల బస్తాప్కి

మిగతా 2 లో...



# బ్యాంకు రుణాల మంజూరు వేగవంతం చేయాలి

- అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలి
- జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్

**ఏటూర్ నాగారం మార్చి 25 ప్రజాజ్యోతి** జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాల మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్ సంబంధిత బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్ ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ పిఓ దివాకర టిఎస్ వివిధ ప్రభుత్వ పథకాలకు మంజూరైన రుణాల పురోగతిని సమీక్షించారు. వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి రంగాలకు బ్యాంకర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందజేయాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల

మిగతా 2 లో...

# పారదర్శక ఓటరు జాబితా కోసమే ఎస్ఐఆర్ ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రజాజ్యోతి ) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జిల్లాలో పారదర్శకం గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మాస్టర్ ట్రైనర్లు తహసీల్దార్ లు రఘునాథ్ పల్లి, చిల్పూర్ ద్వారా తహసీల్దార్ లకు, నియోజకవర్గ

మిగతా 2 లో...



# ఏజెంట్ల నిర్వాకం బట్టబయలు...

## గ్యాస్ బండల అక్రమ విక్రయం!

- వినియోగదారులపై మోసం – అధికారుల చర్యలపై ప్రజల డిమాండ్

**ఆత్మకూరు, మార్చి 25 (ప్రజాజ్యోతి ):** ఆత్మకూరు మండలంలో గ్యాస్ సరఫరా వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గ్యాస్ బండలను వినియోగదారులకు అందించాల్సిన బాధ్యత కలిగిన ఏజెన్సీలు తమ విధులను విస్మరిస్తూ, అధిక ధరలకు అక్రమంగా విక్రయిస్తున్న ఘటనలు బయటపడుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఓదెల శివకుమార్ ఈ నెల 3వ తేదీన గ్యాస్ బుకింగ్ చేసుకున్నారు. సాధారణంగా కొన్ని రోజుల్లోనే గ్యాస్ బండ అందాల్సి ఉండగా, 12వ తేదీన అతని మొబైల్ ఫోన్‌కు గ్యాస్ డెలివరీ పూర్తయిందని మెసేజ్ వచ్చింది. అయితే వాస్తవానికి గ్యాస్ బండ తనకు అందలేదు. ఈ విషయంపై అనుమానం కలిగిన శివకుమార్ బుధవారం ఆత్మకూరులోని శ్రీ కామాక్షి ఎంటర్ప్రైజెస్ కార్యాలయానికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. అక్కడ విచారణలో తన పేరుపై బుక్ చేసిన గ్యాస్ బండను

మిగతా 2 లో...

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి...)

సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని,వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పారదర్శక ఓటరు జాబితా కోసమే ఎస్ఐఆర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి...)

స్థాయి ట్రైనర్లకి ఎస్ఐఆర్ మీద బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత,పారదర్శకత కోసం ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత ముఖ్యమని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా భారత ఎన్నికల సంఘం నియమ నిబంధన లకు అనుగుణంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, చనిపోయిన వారి పేర్లను తొలగించడం, తదితర పనులు ఖచ్చితత్వం తో క్షేత్ర స్థాయి లో చేయాలిసి ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయి లో ఎస్ఐఆర్ లో భాగంగా ఎన్యుమరేటర్ అప్లికేషన్ పైన బిఎల్ఓ లు పూర్తి అవగాహన కలిగి ఉండి ఓటర్లకి అందులో ఉన్న వివరాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో లు గోపిరాం, వెంకన్న, తహసీల్దార్ లు, ఎలక్షన్ డిటి పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాల మంజూరు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

రుణాలు బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి ఉన్న బ్యాంకులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లా ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకంగా ఉంటుందని సామాన్య ప్రజలకు, రైతులకు బ్యాంకులు అండగా తోడ్పాటును అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏ పి ఓ వసంత రావు, ఎస్ డి సి ప్రతాప్, డి డి జనార్దన్, ఎస్ ఓ రాజ్ కుమార్, వివిధ బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెంట్ల నిర్వాకం బట్టబయలు



(మొదటి పేజీ తరువాయి...)

ఏజెన్సీ సిబ్బంది ఇతరులకు అధిక ధరకు విక్రయించినట్లు బయటపడింది. ఈ విషయం తెలిసిన వెంటనే శివకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఇదొకటే ఘటన కాదని, ఇలాంటి అక్రమాలు తరచుగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు ఏజెన్సీ సిబ్బంది వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయకుండా, డెలివరీ అయిందని చూపించి బండలను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అంటున్నారు. ఈ విధంగా జరుగుతున్న అక్రమాలతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ప్రస్తుతం గ్యాస్ బండలు రోజువారీ జీవితంలో అత్యవసరంగా మారిన నేపథ్యంలో, సరఫరాలో జరిగే ఈ విధమైన నిర్లక్ష్యం ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు తక్షణమే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.

# జీసీసీ నిర్వహణలో లోపాలు?

(మొదటి పేజీ తరువాయి...)

ఎనిమిది కేజీల తరుగు నిదర్శనంగా పలువురు భావిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతుల నుండి భారీగా కోత విధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేసి ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని యువత డిమాండ్ చేస్తున్నారు. గతంలో జీసీసీ ద్వారా రైతులకు ఇచ్చే రుణాలు ప్రస్తుతం నిలిచిపోయాయని కూడా ఆరోపిస్తున్నారు. జీసీసీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న డైలీ వేతన ఉద్యోగులకు వేతనాల్లో కోత విధిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశాలపై జీసీసీ డిఎం వాణి మేడం స్పందన కోరేందుకు ప్రయత్నించగా, ఆమె ఫోన్ అందుబాటులోకి రాలేదు., జీసీసీ పరిధిలో నిర్వహణ లోపాలు, అవ్యవస్థలు కారణంగా గిరిజనులు, రైతులు, డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

జిసిసి నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టారు





**అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారుల పై చర్యలు తీసుకోవాలి**

**తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు పోడం బాబు**

జీసీసీలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాబు డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్య సంఘ ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఇందిరమ్మ ఇండ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలు
- ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల కలలు సాకారం...
- కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి



**నర్మెట మార్చి 25 ప్రజాజ్యోతి** ఈరోజు నర్మెట్ట మండలంలోని వెల్దండ గ్రామంలో శ్రీ చేర్యాల శ్రావణి సంపత్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి హాజరై, గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగం నరసింహారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇల్లు కలను నిజం చేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలతో గ్రామీణాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మండల అధికార ప్రతినిధి బైరగోని అంజనేయులు, వేణుగోపాల స్వామి చైర్మన్ వంగా భూపాల్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెవుల పరశురాములు, జిల్లా నాయకులు భూక్య జయరాం, నర్మెట్ట–తరిగొప్పుల మండలాల కిసాన్ సెల్ బ్లాక్ కన్వీనర్ గోల్కొండ కొమరయ్య, మండల యూత్ అధ్యక్షుడు బుర్ర నరేష్, గౌడ్ గండిరామారం ఉపసర్పంచ్ జనక నవీన్ బాబు, మాజీ ఎంపీపీ ఇమ్మడి మహేందర్ శోభారాణి, మాజీ మండల అధ్యక్షురాలు మార్క చంద్రకళ, గ్రామ అధ్యక్షుడు పెద్దమాతర నరసింహులు, యూత్ అధ్యక్షుడు మార్క మహేష్, ఉపాధ్యక్షుడు గంగరబోయిన నారాయణ, మహిళా అధ్యక్షురాలు ఆగమల్ల పద్మ పరశురాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు బుస్సీ మోహన్ రెడ్డి, కాసర్ల ఉమాకర్, ఏలూరు మధు, కళ్యాణం రమేష్, కలకుంట్ల ఆంజనేయులు, గోల్కొండ రాములు, అజయ్, మనోహర్, నర్సింహులు, గణేష్, మధు తదితరులు హాజరై వేడుకను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అందరూ గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబం సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి దరఖాస్తు గడువు పొడగింపు

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రజాజ్యోతి):** దళిత నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి ఎస్సి కార్పొరేషన్ ద్వారా రాయితీ పై రవాణా రంగంలో ఎలక్ట్రిక్ స్కూటర్స్, ఎలక్ట్రిక్ ఆటోలు, వ్యవసాయ రంగంలో సోలార్ పంపు కంట్రోల్ యూనిట్లకై ఎస్సి వార్షిక ప్రణాళిక 2025-26 యందు ఓబి ఎంఎంఎస్ ద్వారా దరఖాస్తులు చేసుకునే గడువును ఏప్రిల్ 02వ తేదీ వరకు పొడిగించబడినట్లు కార్యనిర్వాహక సంచాలకులు, జనగామ జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ అధికారి తెలిపారు. ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న అభ్యర్థులు వారి దరఖాస్తుకు సంబంధిత పత్రాలు జతచేసి ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయము రూమ్ నెంబర్ ఎఫ్ 25, ఐ.డి.ఓ.సి, జనగామ కలెక్టర్ ఆఫీస్ లో ఏప్రిల్ 2 వ తేది సాయంత్రం 5.00 వరకు అందజేయాలని తెలిపారు.

## డీజిల్, పెట్రోల్ కు కొరత లేదు

- ఎస్సై ఎం. నరేష్




**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (మార్చి 25)** మండలంలో డీజిల్ పెట్రోల్ కు ఎలాంటి కొరత లేదని ఎస్సై ఎం. నరేష్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడారు.కొంతమంది సామాజిక మాధ్యమాలలో డిజిల్ పెట్రోల్ కొరత ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వాటిని నమ్మొద్దన్నారు. అసత్యపు ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 28 న అంగడి వేలం పాట

**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (మార్చి 25)** మండలకేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతి శుక్రవారం నిర్వహించే కూరగాయలు అంగడిని ఈ నెల 28 న గ్రామపంచాయతీ ఆవరణలో 11.00 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, కార్యదర్శి నరేష్ తెలిపారు.వేలం పాటలో పాల్గొనే వారు 5000/డిపాజిట్ గా గ్రామపంచాయతీలో చెల్లించి రసీదు తీసుకోవాలని కోరారు.

# ప్రతిష్టాత్మకంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు

- పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు వెల్లడి




**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 25, (ప్రజా జ్యోతి):** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలను ఈ నెల 29న ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1955 సంవత్సరం నుంచి ప్రస్తుత విద్యార్థుల వరకు 70 సంవత్సరాల కాలానికి చెందిన పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆత్మీయ సమ్మేళనంగా ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకలు పూర్వ విద్యార్థులందరికీ చిరస్మరణీయంగా నిలిచే విధంగా, కన్నుల పండుగలా జరుగనున్నాయని తెలిపారు. కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు దేశ విదేశాలలో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారని ఆయన అన్నారు. ప్రస్తుతం కళాశాల నూతన భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, అందరికీ అనుబంధమైన పాత కళాశాల భవనం వచ్చే 5 సంవత్సరాల నాటికి అందుబాటులో వుండదని ఆ నేపథ్యంలో, ఆనాటి తరగతి గదులు, స్నేహాలు, అనుభవాలను మరోసారి స్మరించుకునే అరుదైన అవకాశంగా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ వేడుకల ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్ తరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే విధంగా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. రాష్ట్రం నలుమూలలతో పాటు దేశ విదేశాల నుండి కూడా పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ హాజరై ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మీడియా సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, మహిళా కార్యదర్శి జయశ్రీ, ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఈ. శ్రీనివాస్ రావు, మహేందర్, దొడ్డిపల్లి కుమార్, బాల్నే భావన రిషి, గన్ను సురేందర్, శశి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ



**పరకాల, మార్చి 25, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని 12 వ వార్డుకు చెందిన కుమారి బండి చందు(23) మృతిచెందగా విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఓదారుస్తూ చందు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.భాదిత కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణచారి ఆధ్వర్యంలో చలివేంద్రం




**పరకాల, మార్చి 25, (ప్రజా జ్యోతి):** ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న వేళ ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా పరకాల పట్టణ 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి చలివేంద్రం ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కూరగాయల మార్కెట్ గల్లీలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ ప్రజలకు చల్లటి తాగునీరు అందిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా స్వంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు పూర్ణాచారి తెలిపారు. వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతరం కూల్ వాటర్ క్యాన్లతో నీరు అందిస్తామని చెప్పారు.పరకాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజల ఆదరణతోనే తాను సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని, ప్రజల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

## త్రైత శకం 48వ కాలసూచిక క్యాలెండర్ ను మండల ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్ ఆవిష్కరణ

- ప్రబోధా సేవ సమితి కమిటీ మండల అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి



**ఎల్కతుర్తి మార్చ్ 25 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ చేతుల మీదుగా త్రైత శకం 48వ కాలసూచిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అని ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రైతా శకం కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సమగ్రంగా సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం ఇందులో విషదంగా వివరించబడిందని పేర్కొన్నారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, యుగాది"అనే పదం ఉగాది "గా ఎలా మారిందో అర్థసహితంగా వివరించారని స్వామివారిని కొనియాడారు. అలాగే చైత్రమాసం నుంచి పాల్గొన మాసం వరకు తెలుగు సాంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా కాలసూచిక రూపొందించబడినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సిహెచ్ రవి, సూపర్డెంటెంట్ కె. శ్రీనివాస్, ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ అనురాగ్, జూనియర్ అసిస్టెంట్ కె. రమేష్, టైపిస్ట్ ఆర్. రజిని, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో ప్రజా పాలన వైద్య శిబిరంతో ప్రజలకు సేవలు





**ధర్మసాగర్, మార్చి 25 (ప్రజాజ్యోతి)** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో ప్రజా పాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, వైద్య శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో వైద్యులు ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. వృద్ధులు మరియు మహిళలు ఎక్కువగా ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారు.వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య శిబిరం ద్వారా గ్రామ ప్రజలకు ఎంతో మేలు కలిగిందని స్థానికులు తెలిపారు.కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బం ది, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, తమ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎస్సారెస్పి కెనాల్ చెత్త మయం

- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం
- పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యం





**దామెర, మార్చి 25 (ప్రజాజ్యోతి ):** హనుమకొండ జిల్లా దామెర మండలం, ల్యాదల్ల గ్రామంలో ఉన్న ఎస్సారెస్పి కెనాల్ ప్రస్తుతం చెత్తతో నిండిపోతూ దయనీయ స్థితికి చేరుకుంది. గ్రామంలోని కొందరు నిర్లక్ష్యంగా చెత్తను కెనాల్‌లో వేయడం వల్ల నీటి ప్రవాహనికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి.ఈ పరిస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటల కోసం ఉపయోగించే ఈ కెనాల్‌లో చెత్త పేరుకుపోవడం వల్ల నీటి సరఫరా దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా దుర్వాసనలు వ్యాపించి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని భయపడుతున్నారు.ఇప్పటికైనా పంచాయితీ కార్యదర్శి, సంబంధిత అధికారులు స్పందించి కెనాల్‌ను శుభ్రం చేయడంతో పాటు, చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## పార్కింగ్ చేసిన వాహనాలను దగ్ధం చేసిన దుండగులు



**ఎల్కతుర్తి మార్చ్ 25 (ప్రజా జ్యోతి )** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఇంద్రానగర్ గ్రామ సమీపాన ముల్కనూర్ డాక్టర్ సుధాకర్ కు చెందిన ఫామ్ హౌస్ లో పార్కింగ్ చేసిన రెండు టీవీఎస్ ఎక్సెల్ వాహనాలను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పూర్తిగా దగ్ధం చేశారు. ఎందుకు చేశారు..? ఎవరు చేశారు..? అనేది తెలియాల్సి ఉంది. డాక్టర్ సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఎంఏ తెలుగు సెమిస్టర్ పరీక్షల ఫీజు నోటిఫికేషన్

**హనుమకొండ మార్చి 25 (ప్రజా జ్యోతి )** వరంగల్ హంటర్ రోడ్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరిధిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో ఎంఏ తెలుగు కోర్సు సెమిస్టర్ పరీక్షల ఫీజు చెల్లింపులపై నోటిఫికేషన్ విడుదలైంది.జానపద గిరిజన విజ్ఞాన పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. 2025–2026 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎంఏ తెలుగు మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్, అలాగే రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షల ఫీజును 2026 ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు చెల్లించాలని సూచించారు.విద్యార్థులు తమ దరఖాస్తు ఫారాలను పీఠం కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదనంగా, ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 99891 39136, 99894 17299 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## వైభవంగా భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు

- తెలుపు రంగు చామంతి పుష్పాలతో లక్షపుష్పార్చన





**హనుమకొండ, మార్చి25 (ప్రజా జ్యోతి )** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో నిర్వహిస్తున్న వసంత నవరాత్ర మహోత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. బుధవారం (25-03-2026) నిర్వహించిన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో కొనసాగాయి.ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం కల్పోక్త విధానం లో విశేష జపహోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి తెలుపు రంగు చామంతి పుష్పాలతో లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించి, నివేదనలు సమర్పించారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.బుధవారం లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని శ్రీ వేల్పుల భాస్కర్,సత్యవతి, రోహిత్‌లు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనువునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణ చం దర్, మోత్కూరి మయూరి రామేశ్వరరావు, గాండ్ల నవంతి తదితరులుపాల్ గొన్నారు.అదేవిధంగా ప్రముఖ వ్యాపారవేత్త, కాసం వుల్లయ్య బట్టల దుకాణం అధినేత కాసం నమశ్శివాయ దేవస్థానానికి 16 ఎల్.ఈ.డి లైట్లను అందజేశారు. ఈ లైట్లను ధర్మకర్తల సమక్షంలో పర్యవేక్షకుడుకాంతికుమార్ కు అం దించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ దాచేపల్లి సీతా రం తదితరులు పాల్గొన్నారు.రామల సునీత, కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి



**పర్వతగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి)**పర్వతగిరి హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్ఓ ) శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి పాల్గొని కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఏప్రిల్ నెలలో బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే, ఓటర్ జాబితాలో ఉన్న లోపాలను సరిచేయడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేందుకు బీఎల్ఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు

**పర్వతగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి )**మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు ముఖ్య అతిథిగా పాల్గొని గృహ యజమాని పాషా (క్యాంటీన్)కు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబం అభివృద్ధి చెందాలని, ఇంటి వాతావరణం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లూనావత్ పంతులు, మాజీ జడ్పీ సభ్యులు మహ్మద్ సర్వర్, నాయకులు గోనె సంపత్, కంటెం ఏకాంతం, కొండా వెంకన్న, మాజీ ఉపసర్పంచ్‌లు రాపోలు యాకయ్య, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామా నంద్.



**నర్సంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో మున్సిపల్ యంత్రాంగంతో కలిసి పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామా నంద్ స్థానిక వార్డు కౌన్సిలర్ జూలూరి రోజారాణి,నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, 28వ వార్డులో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులను,మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీలను వార్డులోని పారిశుద్ధ ,డ్రైనేజ్ వ్యవస్థను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా 28వ వార్డులో నెలకొన్న సమస్యలను అతి త్వరలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అన్ని వార్డుల పర్యటన ముగిసిన తర్వాత..రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మరోసారి ప్రతి వార్డును సందర్శించడం జరుగుతుందని ఎంత మేరకు సమస్యలను పరిష్కరించామో పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు..వార్డు కౌన్సిలర్స్ మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి,బీరం భరత్ రెడ్డి,అయుబ్ ఖాన్,ముఖ్యులు జూలూరి మనీష్, తాబేటి క్రాంతి,కొయ్యడి సంపత్,కీసర వెంకటేశ్వర్లు,కొంకిస అరుణ,మున్సిపల్ అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం

- సర్పంచ్ కనుకుంట్ల మంజుల



**రాయపర్తి మార్చి 25 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజులఆధ్వర్యంలో సి సి రోడ్లు పనులను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపురం గ్రామం అభివృద్ధిలో ముందు తీసుకెళ్తాను ఆని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల అశోక్ పాల్గొన్నారు. వార్డు సభ్యులు అవి రెడ్ల అశోక్ కన్నబొన రాజు, పులుగుజ్జ వినోద, కనుకుంట్ల లక్ష్మి ,గోగుల వెంకటలక్ష్మి మాజీ సర్పంచ్ ఎన గందుల మురళి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాలువ మరమ్మత్తు పనులకు సహకారం అందించాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి మార్చ్ 25 ప్రజా జ్యోతి** రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి బుధవారం మర్యాద. పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి సంబంధించిన ముఖ్య సమస్యలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ మధ్యలో నుంచి సామర్ల కుంటకు వెళ్లే ఊర కాలువ (డ్రైనేజి) ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారిందని వివరించారు. ఈ కాలువ సరిగా పనిచేయకపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉండడం, వ్యవసాయ భూములకు నీటి పారుదలలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు.ఈ కాలువకు మరమ్మతులు చేసి పునరుద్ధరించినట్లయితే మైలారం గ్రామంతో పాటు చక్రు తండా, పానిష్ తండా గ్రామాల రైతాంగానికి పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ముఖ్యంగా సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూమికి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారం అవుతుందని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే వినతిని శ్రద్ధగా విన్న మంత్రి సీతక్క గారు సమస్యపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుని కాలువ మరమ్మతుల పనులు చేపట్టేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశం ద్వారా స్థానిక రైతాంగానికి ఉపశమనం కలిగే దిశగా కీలక అడుగు పడినట్లుగా భావిస్తున్నారు.

## పెన్షన్ దారుల హక్కులను పరి రక్షించాలి

- రావుల భాస్కరరావు,మండల పెన్షన్ దారుల సంగం అధ్యక్షుడు



**రాయపర్తి మార్చి 21 ప్రజా జ్యోతి**రాయపర్తి మండల కేంద్రంలోని మండల పెన్షన్ దారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఉస్మాన్ ఖాన్, రావుల భాస్కరరావు ఆధ్వర్యంలో బుధవారం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పెన్షన్దారుల హక్కులను కాపాడాలని విజ్ఞాపన చేస్తూ తహసిల్దార్ కార్యాలయంలోని ఇంచార్జ్ రెవెన్యూ అధికారికి మెమోరాండంసమర్పించానైనది అనంతరం పెన్షన్ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి వైవి చంద్ర చూడు పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగికి పెన్షన్ అనేది ఒక హక్కు అని ప్రైస్ ఇండెక్స్ ధరల సూచికను బట్టి డిఏలు మంజూరు చేయడం పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఒక హక్కుగా పరిగణించాలని గతంలో తీర్పు ఇవ్వడం జరిగింది. ఉద్యోగ సంఘాలకు ప్రతినిధులకు తెలియకుండానే పార్లమెంటులో పెన్షనర్ల యొక్క ఆర్థిక అవసరాలను తమ నియంత్రణలో తేవడానికి ఒక చట్టం తయారు చేయడం విచారకరమని దీన్ని న్యాయంగానే ఎదుర్కొంటామని కోర్టులోనే తేల్చుకుంటామని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ బిల్లు పెన్షన్ దారులకు ఒక సంఘటన మారకుండా చూడాలని ప్రధానమంత్రి మోడీ గారిని సంఘ ప్రతినిధులు కోరారు ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు జిల్లా నాయకులు అబ్బోజు రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (ప్రజా జ్యోతి )**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అంగన్వా డి భవనం నిర్మాణ పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. గ్రామంలోని పిల్లలు గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించేలా భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సతీష్, ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తహసిల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (ప్రజా జ్యోతి) పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూ వివాదాలకు సంబంధించిన అన్ని రికార్డులు, పొజిషన్ సమగ్రంగా పరిశీలించి నివేదికలను అందచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రెవెన్యూ మరియు అటవీ శాఖలకు సంబంధించిన భూ వివాదాల విషయంలో సంయుక్త సర్వేలు నిర్వహించడం ద్వారా హద్దులను నిర్ణయించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. భూ సరిహద్దుల విషయంలో తలెత్తుతున్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు పనిచేయాలని సూచించారు. అలాగే, భూ సమస్యల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి, గన్‌పూర్, గోరి.కొత్తపల్లి, రేగొండ, చిట్యాల, టేకుమాట్ల, మొగుళ్ల పల్లి మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి : డిసిపి రాజమహేంద్ర నాయక్



కొడకండ్ల, మార్చి 25 (ప్రజాజ్యోతి) : రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని డిసిపి రాజమహేంద్ర నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో అలైవ్ అరైవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, హెల్మెట్, సీట్ బెల్ట్, ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వేగ నియంత్రణ పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల మద్యం సేవించి నడిపిన వ్యక్తితో పాటు నిబంధనలు పాటించిన వ్యక్తి కీ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రొడ్డులో ఎటు వెలుతున్నామని గ్రహించి వెల్లాలని, నిర్లక్ష్యడైవింగ్ తో, సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డైవింగ్ చేయకూడదని, వాహనం నడిపే వ్యక్తి కీ లైసెన్స్ ఉండాలని, నిదానమే, ప్రదానమని, క్షేమంగా పోవాలని, క్షేమంగా రావాలని తెలిపారు. ఇంటి బాధ్యతలను నెరవేరుస్తున్న తండ్రి ప్రయాణ సమయంలో తప్పకుండా హెల్మెట్ వాడేలా హెల్మెట్ వలన కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపే వారికి పోలీస్ సిబ్బంది హెల్మెట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి అంబటి నర్సయ్య, సిఐ జానకి రాంరెడ్డి, ఎస్ఐ చింత రాజు గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాను ప్రసాద్, స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠాలు చెప్పిన గురువు, మార్గం చూపిన మహనీయుడు

- జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్
- ఘనంగా ఉపాధ్యాయురాలు హేమలత పదవీ విరమణ వేడుక





గణపురం ప్రజాజ్యోతి మర్చి 25 పాఠాలు నేర్పిన గురువు,జీవితం నేర్పిన మహనీయుడని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల సేవలు అమూల్యమైనవని డీఈవో రాజేందర్ పేర్కొన్నారు. గణపురం జెడ్పీహెచ్ఎస్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు మదాడి హేమలత పదవీ విరమణ బుధవారం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో రాజేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదని, భావి భారత పౌరులను నిర్మించే శిల్పులని అన్నారు. హేమలత తన సుదీర్ఘ వృత్తి జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అనంతరం హేమలత దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఎంఈవో అఫ్రోజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం ఇవ్వరా

- ఓసీ-3 గని వద్ద కొండంపల్లి గ్రామస్తుల ఆందోళన
- అధికారులు తీరుపై ఆగ్రహం
- సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన





గణపురం ప్రజాజ్యోతి మర్చి 25 పరిహారం చెల్లింపులో జిల్లా అధికార యంత్రం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని బుధవారం ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన కొండపల్లి వాసులు ఓసి వద్ద ఆందోళన చేపట్టారు.రూ.140 కోట్ల పరిహారం ఫైలు ఎప్పుడు కదులుతుందని వందలాది మంది నిర్వాసితులు ఏకమై గని పనులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ ఏడాది కాలంగా పరిహారం నిధుల విడుదల పెండింగ్‌లో ఉండటంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో లేని విధంగా కొత్తగా 'పట్టా' నిబంధనలను తెరపైకి తీసుకురావడం అన్యాయమని వాపోయారు. గ్రామంలో దుమ్ము, ధూళి మధ్య బతకలేకపోతున్నాం.. పేలుళ్ల వల్ల ఇళ్లు పగుళ్లు ఇస్తున్నాయని తమ గోడును వెళ్లగక్కారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో కనీస వసతులు కల్పించి, గ్రామ తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. దీంతోసింగరేణి అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి, జీఎంతో మాట్లాడించారు. సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని జీఎం హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి ఆందోళన విరమించారు. తమ సమస్యలపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎన్జిసి కార్యక్రమాలు




ప్రజాజ్యోతి –మొగుళ్లపల్లి (మార్చి 25) మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో గత రెండు రోజులుగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాగ్యశ్రీ ఆధ్వర్యంలో నేషనల్ గ్రీన్ కార్ప్స (NGC) కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా "మిల్లెట్స్ & సలాడ్స్ వర్క్‌షాప్, సీడ్ బాల్ తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల NGC కోఆర్డినేటర్ ఎం రాజు విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత, ముఖ్యంగా మిల్లెట్స్ (సిరిధాన్యాలు) వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ రకాల సలాడ్స్ తయారీ నేర్చుకుని, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం మరియు వాటి ఆవశ్యకత తెలియజేస్తూ సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, విత్తనాలను మట్టితో కలిపి సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ సీడ్ బాల్స్‌ను ఖాళీ ప్రదేశాల్లో నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధమయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న సురేందర్ కళ్యాణి, అనిల్ కుమార్ కుమారస్వామి, ప్రవీణ్, లలిత పద్మ విజయభాస్కర్ ఎన్సిసి అధికారి రాజయ్య, శ్రీ కల ,మజార్ ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపురం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి గా కృష్ణ గౌడ్



గణపురం ప్రజాజ్యోతి మర్చి 25 గణపురం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గా ఓరుగంటి కృష్ణ గౌడ్ ఎన్నికయ్యారు.బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాములు నాయక్, ఉపాధ్యక్షుడు బోట్ల కార్తీక్ ఆదేశాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గట్టు ప్రదీప్ గౌడ్, ఉపాధ్యక్షుడు మొగిలి శంకర్ ఆధ్వర్యంలో గణపురం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో గణపురం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఓరుగంటి కృష్ణ గౌడ్ ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షుడు పోనగంటి మాలహల్ రావు ఉపాధ్యక్షురాలు గుర్రం లావణ్య (మైలారం)వర్కింగ్ ప్రెసిడెంట్ కనిపర్తి వినయ్ (అప్పయ్యపల్లె) ప్రధాన కార్యదర్శి మారవేణి ఐలయ్య (బుద్ధారం)కోశాధికారిచౌదరి స్వప్న (బసవరాజుపల్లి)ప్రచార కార్యదర్శి దంసాని శ్రీకాంత్ (నగరంపల్లె)సహాయ కార్యదర్శి: తూర్పునూరి రమేష్‌గౌడ్ (కర్కపల్లి)అధికార ప్రతినిధి తరిగొప్పుల రాజు (కొండాపూర్)కమిటీ సభ్యులు ఇనుముల మమత (సీతారాంపూర్) భోగం రమ (బురకాయలగూడెం)బరిగల శోభ (గాంధీనగర్) లు ఎన్నికయ్యారు.

## ఘనంగా దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు




ఖానాపురం/మార్చి 25(ప్రజా జ్యోతి) ఖానాపురం మండలం లోని పలు గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కేక్ కటింగ్ చేశారు. తమ అభిమాన నేత సుపుత్రుడిపై ఉన్న అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఎడ్ల బిక్షం రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, వార్డు సభ్యులు వెంకట ప్రసాద్, సాంబయ్య, మల్లికార్జున్, నాగార్జున రెడ్డి, శ్రీను, వేణుగోపాల్, కిషన్, నాగరాజు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహం మరియు భోజనశాలను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వసతి గృహం నిర్వహణ, సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల పరిస్థితి తదితర అంశాలపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



**కన్నాయిగూడెం, మార్చి 25(ప్రజా జ్యోతి న్యూస్) :** నాడు "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఆర్ సీ ఎస్ కే ఏటూరునాగారం ప్రత్యేక వైద్య బృందం డాక్టర్ నరహరి నేతృత్వంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కన్నాయిగూడెం వద్ద విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రవితేజ సీపీఆర్ (హృదయ–శ్వాస పునరుద్ధరణ) పై శిక్షణ ఇచ్చి, దాని ప్రాముఖ్యతను వివరించారు. ఎవరికైనా మానసిక సమస్యలు ఉన్నట్లయితే టెలి–మానస్ సేవల ద్వారా 14416 నంబర్ ని సంప్రదించి వైద్య సహాయం, తగిన సూచనలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రహశ్, డాక్టర్ హర్ష, డాక్టర్ శ్రీ సాయి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నిఖిత, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ కిషన్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ సారంగపాణి, ఏఎన్ఎమ్ రజని, ఫార్మసిస్ట్ భాస్కర్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు అజ్మీర్ యుగేందర్, చందర్ సింగ్, కృష్ణ, నరేష్, అనిల్, ఏఎన్ఎమ్ కల్పన, గంగరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన - సర్పంచ్ బొల్లం ఉమా రాణి



**రఘునాథపల్లి, మార్చ్ 25 ( ప్రజాజ్యోతి )** రఘునాథపల్లి మండల కేంద్రంలోని దొడ్డు గుట్ట వద్ద గల శ్రీ అయోధ్య రామాలయం వద్ద ఈ నెల 27నా 10గంటలకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లోబుధవారం ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్,పాశం రాజేంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి– రాజీవ్ ల చేతుల మీదుగా 107వ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా రాణి మాట్లాడుతూ..... దొడ్డు గుట్ట శ్రీ అయోధ్య రామాలయం వద్ద జరిగే శ్రీ సీతారాముల కల్యాణా నికి గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ బాలకిషన్, ఉప సర్పంచ్ ద్యావర యాక య్య, వార్డు సభ్యులు స్పందన్, శ్రీనివాస్,గ్రామస్తులు శతరాశి రాములు,రాఘవ రెడ్డి,దుబ్బాక నాగేష్,శాడ శ్రీనివాస్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవార్డ్ గ్రహీతకు సన్నిహితుల సన్మానం



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి,మార్చి 25** ఉగాది పర్వదిన పురస్కరించుకొని వివేకనంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా గ్యాదంగి తిరుపతిని, సన్నిహితులు శ్రేయోభిలాషులు బుధవారం రోజున ఘనంగా బొకేలు శాలువాలు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సన్నిహితులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఉత్తమ అవార్డు మరెన్నో అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్నిహితులు సంపత్ రెడ్డి, లక్ష్మణరావు, మ హేందర్, నాగరాజ్ సదానందం, వెంకటేశ్వర్లు, విజయ్, రమేష్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి..!

- **-అఖిల భారత రైతు సమైక్య(ఏఐకేఎఫ్)మండల కన్వీనర్ గోనె రామచందర్**



**సంగెం,మార్చి25(ప్రజాజ్యోతి):** మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని ఏఐకేఎఫ్ మండల కన్వీనర్ గోనె రామచందర్ అన్నారు.బుధవారం రోజున మండలంలోని కుంటపల్లి గ్రామంలో అఖిల భారత రైతు సమైక్య మండల కమిటీ సమావేశం కామ్రేడ్ రౌతు శ్రీనివాస్ అధ్యక్షన జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనె రామచందర్ మాట్లాడుతూ..మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఎలాంటి శక్తులు వర్తించకుండా అధికారులు చూడాలని ఇప్పటికే మక్కలు కోసే సమయం వచ్చిందని వెంటనే ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో ఉండి రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా గన్ని సంచులను కూడా అందుబాటులో ఉంచి ప్రభుత్వ మద్దతు ధర 2400 రూపాయల చొప్పున రైతులకు చెల్లించాలని అన్నారు.వ్యవసాయ అధికారులు గతంలో పంటలు నమోదు చేయకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడి ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రమించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవడం జరిగిందని ప్రభుత్వం మద్దతు ధర 2400 రూపాయలు రైతులకు అందలేకపోయినాయని తెలిపారు.ఇప్పటికైనా వెంటనే వ్యవసాయ అధికారులు రైతులకు ఏ ఇబ్బందులు కలగకుండా పండిన పంటలను స్వేచ్ఛగా మద్దతు ధర ద్వారా ప్రభుత్వానికి అమ్ముకునే విధంగా రైతులకు సహకరించాలని ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రైతుల యొక్క పంటలను ప్రభుత్వానికి అమ్ముకునే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఇప్పటికే మొక్కజొన్న కోసే సమయానికి వచ్చింది కాబట్టి కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎనబోతుల సాంబయ్య,జక్క అశోక్,రాగిరి రవి,పాపయ్య,జక్క ఎల్లయ్య,వీరస్వామి,సోమిరెడ్డి రవి సంపత్,సాంబయ్య పాల్గొన్నారు

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు - వదంతులను నమ్మవద్దు

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్, మార్చి 25 (ప్రజాజ్యోతి ):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని వరంగల్ సీపీ స్పష్టం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల వల్ల ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకుంటున్నారని తెలిపారు. దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు. వరంగల్ కమిషనరేట్ అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## వేగంగా కొనసాగుతున్న ప్రహరి నిర్మాణం

- **మరింత తోడ్పాటు అందించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి**



**ఖానాపురం/ మార్చి 25 (ప్రజా జ్యోతి )** ఖానాపురం మండలం బుధరావుపేట శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రహరీ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందించారు. దాతల సహకారంతో ప్రహరీ నిర్మాణ కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రహరీ నిర్మాణానికి మిగతా దాతలు తోడ్పాటు అందించి, స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు, అర్చక స్వామి విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ,ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలి

- - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర
- - ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ఎస్సీ,ఎస్టీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత కమిటీ సభ్యులకు,పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఏఎస్పీ మమన్ భట్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో కలిసి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారంఅయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.క్షేత్ర స్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే పలుప్రతిష్టాత్మక మైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఏఎస్పీ మనన్ భట్ మాట్లాడుతూ.. అట్రాసిటీ కేసుల విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎఫ్ఐఆర్,చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్,ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్,డిపిఓ వెంకయ్య, డిఎం అండ్ హెచ్ఓ గోపాల్ రావు,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, సునర్కని రాంబాబు,మురకుంట్ల నరేందర్,చింత కృష్ణ, బానోత్ రాము నాయక్,జిల్లా అధికారులు,తహాశీల్దార్లు,ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సమగ్రాభివృద్ధి

- రాష్ట్ర బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట
- కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు



**ఏటూర్ నాగారం మార్చి 25 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉంది 28 నెలల కాలంలో అభివృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది మూడవ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయము స్థానము కల్పిస్తూ రాష్ట్ర సంక్షేమానికై కొత్త దిశను చూపించిందని అన్నారు. ఐదు లక్షల రూపాయల ఇందిరమ్మ జీవిత బీమా ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా ఉందని అద్భుతమైన ఆలోచన అని అన్నారు. నిరుద్యోగుల సమస్యలను గుర్తించి తక్షణమే 65 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించడం జరిగిందని మళ్లీ నిరుద్యోగులకోసం మరిన్ని అవకాశాలు సృష్టించే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని అన్నారు అదేవిధంగా ఈ 10 సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టని గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ గ్రూప్ ఫోర్ నియామకాలను చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గుండెల్లో కొలువుదీరిందని అన్నారు అదేవిధంగా 10 సంవత్సరాలు చెయ్యని కారుణ్య నియామకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అన్నారు రైతు సంక్షేమానికై పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వరి ధాన్యానికి కింటకు 500 రూపాయల బోనస్ కల్పించి రైతు భరోసా కింద ఎకరానికి 6000 రూపాయలు మంజూరు చేసింది. గత పది సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేసిందని అట్టి అప్పులకు వడ్డీలు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజల ఆశీస్సులతో ముందుకు తీసుకుపోతుందని అన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

- డ్రగ్స్ అవగాహన సదస్సు ఏర్పాటు.
- ప్రతి ఒక్కరు వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండి ఎలిమెంట్ ధరించాలి.
- ఎస్ ఐ తాజుద్దీన్





**పసర, /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 ప్రజా జ్యోతి** ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పసర ఎస్ ఐ తాజుద్దీన్ అన్నారు. అరివ్ ఆలివ్ ప్రోగ్రామ్ లో భాగంగా హెల్మెట్ పై అవగాహన సదస్సు. డ్రైవింగ్ లైసెన్స్ . డ్రగ్స్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు. డిఎస్పీ కిశోర్ సూచనల మేరకు పసర సి ఐ దయాకర్ పర్యవేక్షణలో పోలీస్ అధికారులు వాహన యజమానులు.డ్రైవర్ లకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి అవగాహన కల్పించారూ ఈ సందర్భంగా ఎస్ ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ వేగం కోసం ప్రాణాలను పణంగా పెట్టొద్దని హెచ్చరించారు. రహదారులపై జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. డ్రైవింగ్ సమయంలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఉపయోగించాలి అని సూచించారు. రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల ప్రాంతంలో జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. “మీ కుటుంబ సభ్యులు మీ కోసం ఎదురు చూస్తున్నారు... కాబట్టి జాగ్రత్తగా డ్రైవ్ చేయండి, క్షేమంగా ఇంటికి చేరండి” అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాన సూచనలు పాటించాలి సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించండి హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయొద్దు రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ చేయొద్దు మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవ్ చేయండి మద్యం సేవించి వాహనం నడపొద్దు సురక్షిత ప్రయాణం మీ చేతుల్లోనే ఉంది! ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ

- సర్పంచ్ నానుమాస కరుణాకర్.



**చెన్నారావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి )** ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని పాత ముగ్దుంపురం సర్పంచ్ నానుమాస కరుణాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామంలో లబ్ధిదారునికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు.వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన నాంపల్లి శ్యాం ప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురై ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన సర్పంచ్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం స్పందించి రూ. 48,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ.. నిరుపేదలు అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో, ఈ సహాయం వారికి ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్వాల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నానుమాస వీరస్వామి, వార్డు మెంబర్లు నాంపల్లి సంపత్, జన్ను రమేష్, మాదాసి అనిత, పటాన్ హసీనా, దొనికల రాజమాత, కొయ్యల స్వప్న, గద్దల ప్రశాంత్, మాదాసి రమేష్, పరికి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల అమలు అభినందనీయం

- పూసల సంఘం గ్రామ అధ్యక్షుడు ముదురుకొల్ల చిన్న సాంబయ్య.



**చెన్నారావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట గ్రామంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్యను పాలక మండలి సభ్యులను పూసల సంఘం గ్రామ అధ్యక్షుడు ముదురుకొల్ల చిన్న సాంబయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధాన సమస్యలుగా ఉన్న కోతులు వీధి కుక్కల బెడదను నివారించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వీధి కుక్కలు కోతుల నివారణతో పాఠశాల విద్యార్థులు వృద్ధులు మహిళలు వికలాంగులు భయం లేకుండా తిరుగుతున్నారని ఇది శుభపరిణామమని కొనియాడారు. కేవలం అభివృద్ధి పనులే కాకుండా గ్రామంలో జరిగే శుభ అశుభ కార్యకలాపాలకు సర్పంచ్ స్వయంగా హాజరవుతూ ప్రజలకు అండగా ఉంటున్నారని తెలిపారు.మరిన్ని అభివృద్ధి పనులకు రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరకుండా సైడ్ కాల్వలను వెంటనే శుభ్రం చేయించాలనీ వీధి లైట్ల మరమ్మతులు చెత్త నివారణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలనీ గ్రామంలో గ్రంథాలయం లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిన్నారి హర్షిని నీ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సంగెం,మార్చి25(ప్రజాజ్యోతి ):** మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బొమ్మ వెంకటేశ్వర్లు–మంజుల దంపతుల కుమార్తె హర్షిని సారి ఫంక్షన్ వేడుకలో బుధవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని చిన్నారిని దీవించి చల్లా కానుకను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి,కార్పొరేటర్లు శివ,బాబు,వార్డు నెంబర్ న్యాలా అశోక్ యాదవ్,మాజీ సర్పంచ్ ఉమాదేవి, మాజీ ఉపసర్పంచ్ పోషాల కుమారస్వామీ,పోశాల అశోక్,నాయకులు సాంబమూర్తి, సాధనందం, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రాములు ,చిన్నారెడ్డి, రమేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు

# గురుకులం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 25 ( ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం జనగామ లోని మైనారిటి సంక్షేమ గురుకులం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రూమ్ ని చెక్ చేసి, ఆ తరవాత పదవ తరగతి విద్యార్థుల దగ్గరకి వెళ్లి మాథ్స్ పరీక్షకి ఏవిధంగా ప్రిపేర్ అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. మాథ్స్ లోని కొన్ని అంశాలని కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు భోదించారు. మాథ్స్ లోని కొన్ని అంశాలని కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు భోదించారు. కిచెన్ రూమ్ లోకి వెళ్లి వంట సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. చుట్టూ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా పెట్టుకోవాలని, టాయిలెట్స్, విద్యార్థుల రూమ్ లు కూడా నీట్ గా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం శామీర్ పేట్ గ్రామం లోని ఇందిరమ్మ ఇళ్ల ను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటికి ఎంత ఖర్చు అయ్యింది నిర్మాణం జరిగిన తీరును అలాగే సొంత ఇంటి కల నెరవేరడం తో వారి అభిప్రాయాలను కలెక్టర్ స్వయం గా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డిపిస్డిఓ విక్రమ్, హౌసింగ్ పీడీ మాతృ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో పెట్రోల్ కొరత

- బంకు లో నీల్ ,బ్లాక్ లో పుల్
- ప్రజల్లో ఆందోళన

**ఏటూర్ నాగారం మార్చి 25 ప్రజా జ్యోతి**ములుగు జిల్లా ఏటూర్ నాగారం ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్, బంకులో పెట్రోలో కొరత తీవ్రంగా కనిపిస్తోంది. గత రెండు రోజులుగా స్థానిక పెట్రోల్ బంకుల వద్ద ఇంధనం అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దూర గ్రామాల ప్రజలు, రైతులు, అత్యవసర సేవలకు వెళ్లాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పెట్రోల్ బంకుల వద్ద వాహనాల క్యూలు కనిపిస్తున్నాయి. కొంతమంది వాహనదారులు గంటల తరబడి వేచి చూసినా ఇంధనం దొరకక నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఈ పరిస్థితితో స్థానిక వ్యాపారాలు, రవాణా సేవలు కూడా ప్రభావితమవుతున్నాయి.ఇక మరోవైపు, తెలంగాణ పోలీసులు అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ, రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదని, సరిపడా స్టాక్ ఉన్నట్లు తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు.పెట్రోల్ డీలర్ల సంఘం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ, కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా సరఫరా అంతరాయం వల్ల సమస్యలు ఏర్పడ్డాయని, త్వరలో పరిస్థితి సాధారణం అవుతుందని తెలిపింది. ఏటూర్ నాగారం మండలంలో 5 పెట్రోల్ బంకులు ఉన్నాయి. 163వజాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ బంకులు శ్రీనివాస్ పెట్రోల్ బంకులో గత 8రోజుల నుండి పెట్రోల్ అందుబాటులో లేదు. ఎస్సార్ నాయర్ పిట్రోలో బంక్ లో గత 3 రోజుల నుండి పెట్రోల్ అందుబాటులో లేదు. ధనలక్ష్మి పెట్రోల్ బంకులో గత బుధవారం ఉదయం నుంచి పెట్రోల్ బంకులో అందుబాటులో లేదు అంటూ బంకు నిర్వాహకులు తెలపడం జరిగింది. రామన్న గూడెం. రోడ్డు చిన్న బోయిన పల్లి గ్రామంలో మాత్రమే పెట్రోలో డీజిల్ అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలపడం జరిగింది. బంకులో నీల్. బ్లాక్ మార్కెట్ పుల్ గా దొరుకుతుంది. బయట అధిక ధరలకు పెట్రోలో డీజిల్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అయితే, స్థానిక ప్రజలు మాత్రం తక్షణ చర్యలు తీసుకుని ఇంధన సరఫరా సక్రమంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఇబ్బందులు మరింత పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా "రీ-ఇగ్నైట్ 2026" ఆవిష్కరణలకు నూతన ఉత్సాహం

**వరంగల్ సిటీ, మార్చి 25 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఐ ఎస్ టి ఈ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో "రీ–ఇగ్నైట్ 2026" పేరుతో మూడు రోజుల ప్రధాన కార్యక్రమం మార్చి 23 నుండి 25, 2026 వరకు విజయవంతంగా నిర్వహించబడింది. "ఆవిష్కరణలకు పునరుద్ధానం – ప్రతిభకు కొత్త దిశ" అనే భావనతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా(న్ని ఐ ఎస్ టి ఈ ఫ్యాకల్టీ అడ్వైజర్ డా. ఆసియా సుల్తానా సమన్వయం చేయగా, వైస్ ప్రిన్సిపాల్ మరియు కో–కన్వీనర్ ప్రొ. కె. తిరుపతి



రావు, ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ ప్రొ. కె. ప్రకాష్ మార్గదర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఐ ఎస్ టి ఈ స్టూడెంట్ చాప్టర్‌ను పునఃప్రారంభించి, సుమారు 200 మంది కొత్త సభ్యులను నమోదు చేశారు. మొత్తం 280 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. కె. రాజా నరేందర్ రెడ్డి విద్యార్థులకు ఆవిష్కరణ, పరిశోధన, ఉపాధి అవకాశాలపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. టి–హబ్‌కు చెందిన సజీద్, సందీప్ అక్కరపెల్లీ, ఈ. మణికంఠ వంటి ప్రముఖులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, సాంకేతిక రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా టెక్నికల్ క్విజ్, ఐడియా పిచింగ్ వంటి పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన యాజమాన్యం, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో వైభవంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు

- పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల ఆగమనానికి సిద్ధం
- పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస రావు



**వరంగల్ సిటీ, మార్చి 25(ప్రజాజ్యోతి ):**వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు(1955 – 2026) ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఇ.వి. శ్రీనివాస్ రావు అధ్యక్షతన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ 1955 సంవత్సరం విద్యార్థుల నుండి ప్రస్తుత సంవత్సరం విద్యార్థుల వరకు 70ఏళ్ల విద్యార్థులను ఒకేచోట కలిపే ఆత్మీయ సమ్మేళనంగా ఈ వేడుక కన్నుల పండుగగా జరుగనుందని తెలిపారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. కళాశాలలో చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడం, ప్రస్తుత విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సత్కార సభలు, జ్ఞాపికల ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కళాశాల నూతన భవన నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అందరి జ్ఞాపకమైన కళాశాల పాత బిల్డింగ్ త్వరలో కూల్చబడనున్న నేపథ్యంలో ఆనాటి తరగతి గదుల జ్ఞాపకాలను మరొకసారి నెమరువేసుకోవడానికి పూర్వ విద్యార్థులందరూ ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో తరలిరావాలని ఇ.వి. శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, మహిళా కార్యదర్శి జయశ్రీ, ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఈ. శ్రీనివాస్ రావు, మహేందర్, దొడ్డిపల్లి కుమార్, బాల్నే భావన రిషి, గన్ను సురేందర్, శశి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## 39వ డివిజన్‌లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం

- ప్రజలందరూ పాల్గొనాలని ఆహ్వానం



**వరంగల్ సిటీ, మార్చి 25(ప్రజాజ్యోతి ):**వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 39వ డివిజన్‌లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం రోజున జరగబోయే ఈ మహోత్సవాన్ని కార్యనిర్వాహణ అధ్యక్షుడు బోరిగం నాగరాజు అధ్యక్షతన, ఛత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు బోరిగం నాగరాజు తెలిపారు. శ్రీరామనవమి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావించబడుతుంది. ఈ రోజు శ్రీరాముడు జన్మించిన రోజు కావడంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ఆలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. ఈ కళ్యాణ మహోత్సవం ద్వారా శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలత కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా 39వ డివిజన్ ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావును ఆహ్వానించినట్లు తెలిపారు. ఆహ్వాన కార్యక్రమంలో రాధారపు మహేష్, ఇమ్మడిశెట్టి రాజు, మంద రవీందర్, మద్దూరి శివ, గజ్జల వీరన్న, చక్రం సందీప్, భూపతి సునీల్, పందు తదితరులు, అలాగే బజరంగ్ దళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్సిడీలో వ్యవసాయ గడ్డి కట్టే మిషన్లు పంపిణీ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):**ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీవంతరావు పల్లికి చెందిన రాగుల రవి, రాగుల లక్ష్మయ్యకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలో వ్యవసాయ బెయిలెర్ గడ్డి కట్టే మిషన్లు పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బానోత్ రవి చందర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం విడుదల చేస్తున్న 50 శాతం సబ్సిడీతో వాహనాల్లో రైతులకు పేదలను ఎంతో అండగా ఉంటుందన్నారు. రైతులు ఇలాంటి సబ్సిడీ సదుపాయాలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,మార్కెట్ కమిటి డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్,బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న,ములుగు పట్టణ అధ్యక్షుడు అభినయచారి, నాయకులు



విజయ్ యాదవ్,యూత్ నాయకులు గూడెపు రాకేష్,గోలి గోవర్ధన్ రెడ్డి,గోలి రాజేందర్ రెడ్డి, రాగుల వెంకటేష్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల తీరుపై జల్లి గ్రామస్థుల ఆగ్రహం






- **అక్రమ కేసులు పెట్టారని స్టేషన్ ముందు ధర్నా.**
- **కొంతమంది రాజకీయ నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి కావాలని అక్రమ కేసులు చేశారని పోలీస్ స్టేషన్ ముందు జల్లి గ్రామస్తుల ఆందోళన.**

చెన్నారావుపేట మార్చి 25 (ప్రజాజ్యోతి) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామస్థులు పోలీసుల తీరును నిరసిస్తూ బుధవారం పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ధర్నాకు దిగారు. కొంతమంది రాజకీయ నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి కావాలనే అక్రమంగా తమపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు సాక్ష్యాలు సృష్టించి అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ ఏసీపీ రవీందర్ వాహనాన్ని అడ్డుకున్నారు. అసలేం జరిగిందంటే?..గ్రామానికి చెందిన మంచాల నరేష్ అనే వ్యక్తి ఫిబ్రవరి 25న అదే గ్రామానికి చెందిన దొంతరబోయిన కొమ్మాలు మరియు అతని కుమారులు రాజేందర్ నరేష్ సురేష్‌లపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు కోసం పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. దర్యాప్తు సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై బాధితులు మరియు గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.గొడవ జరిగిన ప్రదేశం ఒకటైతే పోలీసులు సాక్ష్యాలను వేరే చోట సేకరించారని ఆరోపించారు. అసలు సంబంధం లేని వేరే ఊరి వ్యక్తులను తీసుకువచ్చి వారి చేతికి కర్రలు ఇచ్చి సాక్ష్యాల కోసం ఫొటోలు తీశారని బాధితులు మండిపడ్డారు.కేసును తప్పుదోవ పట్టించి తమను అక్రమంగా ఇరికించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఇది కావాలని చేస్తున్న కుట్రని గ్రామస్థులు పేర్కొన్నారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు స్టేషన్ ముందు బైఠాయించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు

## పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ – 6200 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు

మహాముత్తారం,మార్చి 25. ప్రజాజ్యోతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆధ్వర్యంలో అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో బుధవారం పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈకార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "Arrive Alive" కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహించామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మెడికల్ క్యాంపులు కొనసాగిస్తామని తెలిపారు.ఈ క్యాంప్ ద్వారా సుమారు 6200 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించబడ్డాయి.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ (హైదరాబాద్), ఏకశిల హాస్పిటల్ (హనుమకొండ), సిగ్మా హాస్పిటల్, కూరపాటి హాస్పిటల్స్, శరత్ లేజర్ ఐ కేర్ (హనుమకొండ), భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 34 మంది వైద్యులు 9 విభాగాల్లో సేవలు అందించారు.ఈ శిబిరంలో గుండె, మూత్రపిండాలు, జనరల్ మెడిసిన్, స్త్రీరోగాలు, కంటి, చర్మ, చెవి–ముక్కు–గొంతు, ఎముకలు మరియు కీళ్ల సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించబడ్డాయి. అదనంగా రక్త పరీక్షలు, 2D ఎకో, ECG వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎఫ్ఓ






నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీదేవి, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ మహాదేవపూర్ సీఐ వెంటేశ్వర్లు స్థానిక ఎస్ఐ మహేందర్ కుమార్ పలిమెల ఎస్ఐ రమేష్ కొయ్యూరు ఎస్ఐ నరేష్ మహదేవ్ పూర్ ఎస్ఐ శశాంక్ కాటారం ఎస్ఐ 2 రాజశేఖర్ మహముత్తారం ట్రైనీంగ్ ఎస్ఐ మహేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన వారికి భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జగన్ అరెస్ట్




లింగాల గణపురం, మార్చి, 25 (ప్రజాజ్యోతి): – రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ చలో అసెంబ్లీ ముట్టడి పిలుపునిచ్చారు లింగాల గణపురం మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జగన్ అరెస్ట్ ఈ సందర్భంగా మండల కార్యదర్శి జగన్ మాట్లాడుతూ ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయకుండా అడిగిన వారి పైన కేసులు పెట్టడం సరికాదని తక్షణమే విద్యార్థి నాయకుల పైన పెట్టిన కేసులను బేశరథిగా ఎత్తివేసీ పెండింగ్ లోని స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% కేటాయింపు చేయాలని ఎం ఈ పి 2020 అమలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ,అలాగే ఖమ్మం ,అదిలాబాద్ జిల్లా కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో ఎస్ ఎఫ్ ఐ నాయకులు అసెంబ్లి ముట్టడి పిలుపునిచ్చారు అని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల పక్షాన చిత్త శుద్ధి చూపాలని అన్నారు సీఎం ఇంటీ ముట్టడికి వెనుకాడబోమని ఆయన తెలిపారు

## బిఎల్ ఓ లకు ఎస్ఐఆర్ పై శిక్షణ

- **బీఎల్ వో అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలి.**
- **ప్రతి ఓటరు మ్యాపింగ్ పకడ్బందీగా జరగాలి: తహసీల్దార్ అబిద్ అలీ.**





చెన్నారావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి) ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్వో) అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి ఓటరును పకడ్బందీగా మ్యాపింగ్ చేయాలని చెన్నారావుపేట మండల తహసీల్దార్ మహ్మద్ అబిద్ అలీ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో బి.ఎల్.ఓ లకు నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా వెరిఫికేషన్ నిర్వహించాలని సూచించారు. బి.ఎల్.ఓ లు నిబద్ధతతో పనిచేస్తేనే స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.సాంకేతికతతో పారదర్శకత మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు శిక్షణలో పాల్గొని ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సమగ్రంగా వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు మరియు తప్పుల సవరణపై స్పష్టమైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా ఈ ప్రక్రియ మరింత సులభతరమైందని, అయితే క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రషీద్, మండలంలోని గ్రామ పాలనాధికారులు బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





చెన్నారావుపేట మార్చి 25 (ప్రజాజ్యోతి) మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీఎంఎస్ కమిటీ చైర్మన్ చిలపాక మొగిలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడీ టీచర్ పి. విజయలక్ష్మి మాట్లాడుతూ..గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లల మేధో వికాసం అక్షరాభ్యాసం అంగన్వాడీ కేంద్రాల నుంచే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పి. రజిత, ఏఎన్ఎం రమ, ఆయాలు ఆరెల్లి నీల, రాయరాకుల కట్టమ్మ, మంద శారద, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## రూ. 1040 కోట్లతో బల్దియా బడ్జెట్‌కు ఆమోదం

- వరంగల్ అభివృద్ధికి దిశానిర్దేశం
- మేయర్ గుండు సుధారాణి





**వరంగల్ సిటీ, మార్చి 25(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,040.58 కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌ను బుధవారం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆమోదించారు. బడ్జెట్ వివరాలను అకౌంట్స్ అధికారి శివలింగం వెల్లడించగా, మెజారిటీ సభ్యులు అంగీకారం తెలపడంతో బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఇందులో మూలధన వ్యయాలకు రూ. 691.40 కోట్లు, సాధారణ వ్యయాలకు తగిన నిధులు కేటాయించారు. పన్నులు, గ్రాంట్లు, డిపాజిట్లు ద్వారా ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. సిబ్బంది జీతాలు, పారిశుద్ధ్యం, విద్యుత్ చెల్లింపులు, గ్రీన్ బడ్జెట్, ఇంజనీరింగ్, సాధారణ నిర్వహణ తదితర రంగాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగింది. నగరంలోని 66 డివిజన్ల సమగ్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ వంటి భారీ ప్రాజెక్టులతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు. ప్రజలపై అదనపు పన్నుల భారం లేకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడతామని స్పష్టం చేశారు. ఇక ఇటీవల హన్మకొండ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌ను మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా అధికారులు పాల్గొన్నారు.

## పోషకాహార విలువలపై అవగాహన పెంపొందించుకోవాలి

**ఆత్మకూరు, మార్చి 25 (ప్రజాజ్యోతి):** పోషకాహార విలువలపై గర్భిణీలు, బాలింతలు, అవగాహన పెంపొందించుకోవాలని ఐసీడీస్ సూపర్వైజర్ నసీమా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజలకు ప్రాణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా బుధవారం కామారం గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, ఆశాలకు, ఫ్రీ స్కూల్ పిల్లలకు నసీమా పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. అంగన్ వాడీల ద్వారానే పిల్లలో ఎదుగుదల ఉంటుందని, అంగన్ వాడీలో నాన్న ఏమైనా పౌష్టికాహారం అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట లక్ష్మి, టీచర్ రజిత ఆశ వర్కర్ సుగుణ, ఆయా మాలతీ, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడిగా కందికొండ మోహన్

- ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ మనోజ్ కుమార్ ఏకగ్రీవం





**వరంగల్ సిటీ, మార్చి 25 (ప్రజాజ్యోతి):** హిందూ బంధువులందరినీ ఏకం చేస్తూ రంగశాయిపేట మహంకాళీ దేవాలయ ప్రాంగణంలో ఏప్రిల్ నెలలో నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయటం కొసం ఏర్పాటు చేసిన రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ప్రాంతాల హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడిగా కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ మనోజ్ కుమార్లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రంగశాయిపేట మహంకాళీ ప్రాంగణం వద్దగల కమ్యూనిటీ భవనంలో శంభునిపేట, రంగశాయిపేట ప్రాంతాల్లోని పలు కాలనీల వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్ష కార్యదర్శులుగా కందికొండ మోహన్, శ్రీరామ్ మనోజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కందికొండ మెహన్ మాట్లాడుతూ ఈ హిందూ సమ్మేళనం అనేది హిందూ సమాజ ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక, విలువలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడే ఒక ముఖ్యమైన సామాజిక-ధార్మిక కార్యక్రమమని, హిందువులను ఏక తాటిపైకి తీసుకురావడానికి, ప్రత్యేకించి యువతలో సాంస్కృతిక జాగృతిని కలిగించడానికి ఈ సమ్మేళనాలను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు వివిధ వర్గాల హిందువులను కులమత భేదాలు లేకుండా ఐక్యం చేయడం, సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించడం, హైందవ సమాజాన్ని జాగృతం చేయడం మరియు సామాజిక బలహీనతలను అధిగమించడమే అని తెలిపారు. ఈ సమ్మేళనంలో యజ్ఞాలు, భజన సంకీర్తనలు, మరియు ఆధ్యాత్మిక ప్రవచనాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ సమ్మేళనాలు హిందూ సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని మరియు ధర్మం పట్ల నిబద్ధతను పెంపొందించే వేదికలుగా పనిచేస్తాయని తెలిపారు హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు, ప్రవచనకర్తలు హాజరుకానున్నట్లు, ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతాల హిందూ ప్రజలు పాల్గొని కార్యక్రమ్మన్ని విజయవంతం చేయవలసిందిగా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, శ్రీ రామ్ మనోజ్ కుమార్ కోరారు. ఏప్రిల్ మాసంలో నిర్వహించే ఈ కార్యక్రమ తేదీనీ, సమయాన్ని, హాజరయ్యే ప్రముఖుల వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంభునిపేట రంగశాయిపేట ప్రాంతాల హిందువులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వం ఒక వరం – చట్టబద్ధమైన దత్తతే శ్రేయస్కరం

- చట్టబద్ధమైన దత్తత మార్గమే శ్రేయస్కరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్





**హనుమకొండ మార్చి 25 (ప్రజా జ్యోతి)** మాతృత్వం ఒక వరమని, దానికి చట్టబద్ధమైన దత్తత మార్గమే శ్రేయస్కరమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం కంచరకుంటలోని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రత్యేక దత్తత విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం ఎంపికైన శిశువును హనుమకొండ జిల్లా వడ్డేపల్లికి చెందిన దంపతులకు దత్తతగా అప్పగించారు. ఆ దంపతులు నాలుగు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్నట్లు, సీనియారిటీ ఆధారంగా నాలుగు నెలల శిశువును దత్తతగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్రమ దత్తత చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ప్రతి దత్తత కూడా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా జరగాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ మాట్లాడుతూ, ప్రత్యేక దత్తత విభాగం ద్వారా 2007 సంవత్సరం నుండి ఇప్పటివరకు దేశీయ దత్తత కింద 220 మంది పిల్లలను, విదేశీ దత్తత కింద అమెరికా, మాల్టా, ఇటలీ, దుబాయి వంటి దేశాలకు 12 మంది పిల్లలను దత్తతగా ఇవ్వడం జరిగినట్లు తెలిపారు. కలెక్టర్ శిశు గృహంలో ఉన్న పిల్లలతో ముచ్చటించి, దత్తతకు అందజేయబడిన శిశువును ఎత్తుకొని ఆప్యాయంగా పలకరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, ఇంచార్జి జిల్లా శిశు పరిరక్షణ అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక, శిశు గృహ ఇన్‌చార్జి మేనేజర్ అనుముల మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, నర్స్ పుల్ల మౌనిక మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ డీసీసీబీ మహాజనసభ ఘనంగా నిర్వహణ



**హనుమకొండ, మార్చి 25(ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) ప్రధాన కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు బ్యాంకు ఇన్‌చార్జ్ చాహత్ బాజ్ ఫాయ్ అధ్యక్షతన మహాజనసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు పరిపాలన నివేదికతో పాటు 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలను సభ ముందుంచి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు కూడా సభలో ఆమోదం పొందినట్లు వెల్లడించారు. బ్యాంకు డిపాజిట్ సేకరణ, రుణాల మంజూరులో లక్ష్యాలను చేరుకుంటూ లాభాల దిశగా ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. రైతులు, సహకార సంఘాలకు సమయానికి రుణాలు అందజేస్తూ వ్యవసాయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. పాక్స్ యాక్సిలరేటరీ కార్యక్రమం కింద నాబార్డ్ సహకారంతో నాలుగు సహకార సంఘాలకు డ్రోన్లు అందించడంతో పాటు జనౌషధి కేంద్రాల స్థాపనకు తక్కువ వడ్డీపై రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇతర సంఘాలు కూడా ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్లు చంద్రశేఖర్, రవి మాట్లాడుతూ, పాక్స్ యాక్సిలరేటరీ కార్యక్రమం ద్వారా సహకార సంఘాలను బలోపేతం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి రైతులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా సహకార అధికారులు మాట్లాడుతూ, సహకార రంగ అభివృద్ధికి బ్యాంకులు మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారులు సంజీవరెడ్డి, నీరజ, వాల్య నాయక్, కోదండ రాములు, వరలక్ష్మి, రామ్మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ, తోటపంటల శాఖ, మత్స్యశాఖ అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, బ్యాంకు సీఈఓ వజీర్ సుల్తాన్, ప్రధాన మేనేజర్ ఉషశ్రీ, ఉప ప్రధాన మేనేజర్ అశోక్, ప్రత్యేక విధుల అధికారి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.